క్లుప్తంగా

రేపు మండల సర్వసభ్య సమావేశం

స్టేషన్‌ఘన్‌పూర్: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 30న మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి వివిధ గ్రామాల ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికా రులు సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు.

మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



నర్మెట : శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అమ్మాపురంలో బీజేపీ నాయకులు స్థానిక హనుమాన్ దేవాలయ ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల దళిత మోర్చా అధ్యక్షుడు బుచ్చాల కొంరెల్లి, నాయకులు రంగు మురళి, సిద్ధులు, బూత్ అధ్యక్షుడు గంగం గాల్‌రెడ్డి, వైద్యం సుధాకర్, జంపాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం శ్రీనివాస్‌కు సన్మానం



చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన శాగ శ్రీనివాస్ పదోన్నతిపై మల్కాపూర్ హెచ్‌ఎంగా వెళ్లడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిన్నపెండ్యాల పూర్వ విద్యార్థులు శుక్రవారం గ్రామంలో సన్మానించారు. హెచ్‌ఎంకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్, ఎల్‌ఐసీ భిక్షపతి, సంపత్ పాల్గొన్నారు.

శ్యాం సుందర్‌కు..



పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న లీడింగ్ ఫైర్‌మెన్ శ్యాం సుందర్‌కు 'ఉత్తమ సేవా పురస్కారం' అందుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం అధికారి (ఎస్‌ఎఫ్‌ఓ) శ్రీరాములు, సిబ్బంది శ్యాంసుందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన శ్యాంసుందర్ సేవలను సిబ్బంది కొనియాడారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ పి.కిరణ్‌కుమార్, సిబ్బంది, అశోక్, వెంకటేష్, నరసింహ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు..



బచ్చన్నపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు ఉండడంతో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పలు పాఠశాలల్లో బదిలీ అయిన, నూతనంగా చేరిన ఉపాధ్యాయులకు సన్మాన సభలను నిర్వహించి వారు ఇంత కాలం విద్యార్థులకు బోధించిన విషయాలను గుర్తుకు చేసుకున్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్‌గా అంజయ్య



నర్మెట : విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహకార సంఘం అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన జంగిటి అంజయ్య శుక్రవారం ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు జన్నేపల్లి జనార్దన్‌రెడ్డికి, ఉపాధ్యక్షుడు గుండా శ్రీధర్‌రెడ్డికి, పాడి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి

పాలకుర్తి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మడిపెల్లి యాకాంబరంకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి వచ్చింది. శుక్రవారం వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా గత రాత్రి వచ్చిన ఉత్తర్వులు జారీ చేశారు. యాకాంబరం మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త పీవీ

● పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి



జనగామ రూరల్ : పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జనగామ రూరల్: తొలి తెలుగు ప్రధాని గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త పీవీ నర్సింహారావు అని పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతీ ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణి, అనిత, రామచంద్రం, శ్రీని వాస్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, జాఫర్ షరీఫ్, సమ్మయ్య, ధర్మగోవర్ధన్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

పీవీ సేవలు చిరస్మరణీయం

దేవరుప్పుల : మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, మండల నాయకులు పరీదుల భాస్కర్, బోనగిరి యాకస్వామి, పాండు, వెంకన్న, మల్లయ్య, అశోక్, వెంకన్న, యాకస్వామి, నిఖిల్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 103వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రమేష్, మహాత్మాచారి, వేణువందన, నీవేణి, మల్లేశం, బాలయ్య, శ్రీని వాస్,నరేష్, అఖిల్, జంపయ్య, మహేందర్, కర్ణాకర్‌పాల్గొన్నారు.

కొడకండ్ల : పీవీ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం పీవీ చిత్రపటానికి ఆయన పూలమాల నివాళుర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. నాయకులు రవీందర్, అంజయ్య, కడారి శివరాములు, రమేశ్, ఖలీం, వెంకన్న, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, రవీందర్, శ్రీను వెంకట్రామానాయక్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక సంస్కరణలకు పీవీ దిక్సూచి

పాలకుర్తి టౌన్: దేశ ఆర్థిక సంస్కరణలకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దిక్సూచిగా నిలిచాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయమణ అన్నారు. పీవీ 103వ జయంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు పోగు శ్రీనివాస్, బైరు భార్గవ్, బీసీ సెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, సోమ శ్రీకాంత్, పన్నీరు వెంకన్న,భూముల దండయ్య, సుధాకర్ నాయక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్‌లో..



దేవరుప్పులలో..



బచ్చన్నపేటలో..



కొడకండ్ల : నివాళులర్పిస్తున్న సురేశ్‌నాయక్

పార్టీని గ్రామాల్లో బలోపేతం చేయాలి

● మాజీ మంత్రి దయాకర్‌రావు



బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి: అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం విస్నూరు రోడ్డులో నూతన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు, కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జీవితం ప్రజలకు సేవలు అందించడంలో విలువ గలదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని అన్నారు. కార్యకర్తలు నాయకులు అధైర్య పడొద్దని అన్నారు. వారికి ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ. మదార్, తీగల దయాకర్, సుందర్‌రాంరెడ్డి, సిందె రామోజీ, ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, కడుదుల కర్నాకర్ రెడ్డి, తాడెం రవి, యాకయ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వృద్ధుడిని చేరదీసిన పోలీసులు



వృద్ధుడిని ఆటోలో తరలిస్తున్న ఏఎస్సై రాజమౌళి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రంగరాయగూడెం గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య దారి తప్పి స్థానిక బస్టాండ్ వద్ద ఒంటరిగా వర్షానికి, చలికి ఇబ్బంది పడుతుండగా గుర్తించిన స్థానిక ఏఎస్సై రాజమౌళి, సిబ్బంది గుర్తించి బాధిత వృద్ధుడిని స్వగ్రామానికి చేర్చారు. స్థానిక బస్టాండ్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఎల్లయ్య తమ గ్రామానికి ఎలా వెళ్లాలో తెలియక అయోమయంలో ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వృద్ధుడి ద్వారా వారి గ్రామం తెలుసుకుని కుమారులకు సమాచారం అందించారు. సాయంత్రమైనా ఎవ్వరూ రాకపోవడంతో వర్షానికి తడిసి చలికి వణుకుతున్న అతడిని గుర్తించిన పోలీసులు తమవంతుగా వృద్ధుడికి పండ్లు అందించారు. అనంతరం ఓ ఆటోలో వృద్ధుడిని రంగరాయగూడెంకు పంపించారు. కార్యక్రమంలో హెచ్‌సీలు కుమారస్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

ఈఓపై జీపీలో ఎంపీఓ విచారణ



విచారణ చేస్తున్న ఎంపీఓ సుధీర్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ ఈఓ సత్యనారాయణ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని కాంగ్రెస్ మండల నాయకుడు చిగురు విజయ్‌కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు ఎంపీఓ సుధీర్‌కుమార్ శుక్రవారం జీపీలో విచారణ చేపట్టారు. ఈఓ, ఫిర్యాదుదారుడు విజయ్‌కుమార్ సమక్షంలో ఎంపీఓ విచారణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ విజయ్‌కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు ఈఓపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతానికి జీపీకి సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను స్వాధీనం చే సుకున్నామని, త్వరలో పూర్తిస్థాయిలో విచారణ చే పట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

ఆంజనేయరాజు సేవలు శ్లాఘనీయం



ఆంజనేయరాజును సన్మానిస్తున్న అధ్యాపకులు

జఫర్‌గఢ్: విద్యాభివృద్ధి కోసం ఆంజనేయరాజు అందించిన సేవలు శ్లాఘనీయమని రిటైర్డ్ జిల్లా ఇంటర్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్ ఇన్‌చార్జ్ విద్యాధికారి ఆంజనేయరాజు ఉద్యోగవిరమణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.పోల్‌రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయరాజును సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైరి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఆంజనేయరాజు పాఠశాల ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించి కళాశాల లెక్చరర్‌గా, ప్రిన్సిపాల్‌గా జిల్లా ఇన్‌చార్జ్ విద్యాధికారిగా విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారన్నారు. ప్రతి అధ్యాపకుడు ఆంజనేయరాజును స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వరంగల్ డీఎల్‌ఈఓ కాక మాధవరావు, ప్రిన్సిపాల్ స్టేట్ కమిటీ సభ్యులు ధర్మేంద్ర, కళాశాల స్థల దాత బజ్జూరి కృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి మొగిళి, మాజీ ఉప సర్పంచ్ నంచర్ల లత యాదగిరి, వివిధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

లింగాలఘణపురం: జనగామ–సూర్యాపేట రోడ్డులో నవాబుపేట జరిగిన రోడ్డు ప్రమాదంలో స్త్రీనిధి రీజినల్ మేనేజర్ నిర్మలకు శుక్రవారం గాయాలయ్యాయి. దేవరుప్పుల మండలంలో స్త్రీనిధిపై నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు కారులో వెళ్తుండగా నవా బుపేట వద్ద వెనుక నుంచి పశువులను రవాణా చేస్తున్న బొలెరో వాహనం కారును ఢీకొనడంతో కారు ముందు వెళ్తున్న మరో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నిర్మల చేతికి గాయాలయ్యాయి. ఈ విషయంపై కారు డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఎస్సై చింత రాజును ప్రశ్నించగా విచారణ జరుపుతున్నామని తెలిపారు.

విద్యార్థులకు ఎక్స్‌ప్రెస్‌లో అనుమతి ఇవ్వాలి

బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేట నుంచి మండలకేంద్రానికి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా అనుమతులను ఇవ్వాలని బీజేపీ సీనియర్ నాయకుడు మార్త భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి చాలా మంది విద్యార్థులు కళాశాలలు, ఆదర్శ పాఠశాలలకు వెళ్తారని వారిని సమయానుకూలంగా ఉన్న ఎక్స్‌ప్రెస్‌లలో కండక్టర్లు ఎక్కనివ్వడం లేదని అన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యార్థులకు అనుమతులను ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రఘురామకృష్ణ

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వీధుల్లో, ఇళ్ల చుట్టూ పిచ్చిమొక్కలు తొందరగా ఏపుగా పెరుగుతాయని అన్నారు. వాటితో ఈగలు, దోమల బెడద కూడా ఎక్కువగా ఉంటుందని అన్నారు. అలాగే తాగునీటి పైపుల లీకేజీలు లేకుండా చూస్తూ ప్రతిరోజు తాగునీరు అందించేలా చూడాలని సూచించారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



లింగాలఘణపురం : మండలంలోని వనపర్తికి చెందిన గోలి రాజిరెడ్డికి చెందిన పాడిగేదె శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. వనపర్తి దుర్గామాత ఆలయం సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద జంపర్ వైర్ తెగడంతో అ క్కడే మేత మేస్తున్న పాడిగేదె స్తంభానికి రాసుకోవడంతో విద్యుత్ సరఫరా జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. బాధితుడు నష్టపరి హారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

అంగన్‌వాడీల బలోపేతానికి కృషి



సౌకర్యాలపై ఆరా తీస్తున్న ఎంపీపీ సబిత, ఎంపీడీఓ వేణుమాధవ్

పెద్దవంగర: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీఓ వేణుమాధవ్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ ఇందిరతో కలసి సందర్శించారు. సొంత భవనాల్లోని కేంద్రాలల్లో వసతులపై ఆరా తీశారు. మరుగుదొడ్లు, కిటికీలు, తలుపులు వట్టి మైనర్ రీపేర్ల గురించి అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. అంగన్‌వాడీ సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో మిషన్ భగీరథ సర్వేపై ఎంపీడీఓ వేణుమాధవ్ సమీక్ష నిర్వహించారు.

కాకతీయ ఉత్సవాలు నిర్వహించాలి



మంత్రి సురేఖకు వినతిపత్రం అందిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

హన్మకొండ: కాకతీయుల సామ్రాజ్య ఘనకీర్తిని చాటడానికి, ఓరుగల్లు వైభవాన్ని ప్రపంచంలో నాలుగు దిశలా వ్యాప్తి చేయడానికి కాకతీయుల ఉత్సవాలను నిర్వహించాలని, సమ్మక్క సారలమ్మ, వేయిస్తంభాల ఆలయ ప్రభను రానున్న తరాలకు తెలియజేందుకు ఈ ఉత్సవాలు ఎంతగానో దోహదం చేస్తాయని తెలంగాణ డ్రమెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సదానందం అన్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హనుమకొండ రాంనగర్‌లోని స్వగృహంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేలాదిమంది నాటక కళాకారులు ఉన్నారని, ఉత్సవాలు నిర్వహించడం వల్ల వారి ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం దక్కుతుందని అన్నారు. అలాగే, కాళోజీ కళాక్షేత్రంలో నాటకాలకు అనుగుణంగా వేదిక నిర్మాణంలో మార్పులు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు వోడపల్లి చక్రపాణి, కోడూరు బాలాజీ, సీతా వెంకటేశ్వర్లు, వనపర్తి రాజేంద్రప్రసాద్, నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేయూ లైబ్రరీలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మల్లారెడ్డి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కేంద్ర లైబ్రరీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఇన్‌చార్జ్ వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు లైబ్రరీలో తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కేయూ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి, ఇంజనీర్ పొన్నాల రామయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నర్సింహారావు, లైబ్రరీ అసిస్టెంట్లు ఇజాక్, ప్రభాకర్, తేజావత్ జావేర్, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది రవిశంకర్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి జయమ్మకు ఘననివాళి



శవపేటిక మోస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి : మండలంలోని నిడిగొండకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి తిప్పారపు జయమ్మ (65) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం నిడిగొండకు చేరుకొని పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మడ్లపల్లి సునిత, బొంగు ఐలయ్య, తిప్పారపు మమత, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

మృతురాలి బంధువైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర నిడిగొండకు చేరుకొని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆమె వెంట ఎండీ అబ్బాస్, బిర్రు నర్సింహులు, ఆంజనేయులు, సత్యనారాయణ, సుధాకర్, సుందర్ తదితరులు ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి



అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

పాలకుర్తి టౌన్: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దుంపలి సంపత్ అన్నారు. శుక్రవారం ఆయన బీజేపీ నాయకులు పెనుగొండ సోమేశ్వర్, పబ్బ సంతోష్, దేవరాజ్‌లతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 200 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరు చూసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ విషయపై ఎంపీడీఓను అడిగితే నిధులు మంజూరు ఉన్నా పనులు చేయడం లేదని అన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయించాలని కోరారు.

కేంద్రమంత్రిని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్



కేంద్రమంత్రిని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నరేశ్‌కుమార్

బచ్చన్నపేట : కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో మంత్రిని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ వాసిక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించామన్నారు. ఫౌండేషన్‌కి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారి అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ అభినందించారని అన్నారు.